

# అర్ఘ్యం

ఎల్. ఆర్. స్వామి

న్యూ జెర్సీ
కథల పోటీలో
ఎంపికై
రు. 1000
బహుమతి
గెల్చుకున్న
కథ

నాకు చాలా ఆనందంగా వుంది. గబగబా నడిచాను. రూముకు వెళ్ళాలి. రవిని కలవాలి రవి నా స్నేహితుడు.

ఎదురుగా పున్నమి నాటి సముద్రము ఆనందంతో ఉప్పొంగి పోతోంది. నిన్నటివరకు ఎక్కడో ఒదిగి, దాగి వున్న నా కోరికల లాంటి చిన్న అలలు, కెరటాలుగా మారి తీరాన్ని తాకుతున్నాయి.

బీచ్ రోడ్ వైపు తిరుగుతూ, జేబు తడిమి చూసాను.

వుంది! డబ్బు భద్రంగానే వుంది! ఒకటో, రెండో కాదు రెండు వేల రూపాయిలు!

హాయిగా ఊపిరి పీల్చాను.

రవిని కలవాలి. రవికి యిచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

ఆరు నెలల క్రితం మాట అది.

నగరమంటే నియోన్ దీపాల వెలుగులో నిగనిగలాడే విశాలమైన రోడ్ల వెనుక వీధి దీపాలకి కూడా నోచుకోని యిరుకు సందులు వుంటాయని తెలియక, నగరానికి వచ్చి కొట్టుమిట్టాడుతున్న రోజులవి.

"మా వూరు, వెళ్ళిపోవాలని అనుకుంటున్నానురా" నేను రవితో అన్నాను. బీచ్‌లోని గులకరాళ్ళని సముద్రంలోకి విసురుతూ కూర్చున్న రవి నన్ను ప్రశ్నార్థకంగా చూసాడు.

"నాలుగు నెలలు అయిపోయాయినా ఊహూఁ వచ్చి "నేను వచ్చా అన్నాను" ఏదారీ కనబడడం లేదు"

ఏ నక్షత్రం కూడా కనబడని నల్లని ఆకాశము నా ఎదుట విస్తరించి వుంది.

"అప్పుడే నిరుత్సాహపడితే ఎలాగరా? నేనున్నాను కదా?" రవి అన్నాడు.

నిజమే! రవియే నాకు ఆధారము. నగరములోనే పుట్టి, పెరిగిన రవికి. తలదాచుకోటానికి ఒక చిన్నగది వుంది. అందులోనే ఓ మూల నాకిచ్చాడు.

"నువ్వున్నావు గనుకే యిన్నాళ్ళు గడప గలిగేనురా నానీ..." నాకు మాటలు రాలేదు. మనీభవించిన నా వైరాగ్యము లాంటి సముద్రాన్ని

